MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments

Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout's, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
బుధవారం 13 -8-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# వినాయక చవితి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

## వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా బాలానగర్ పోలీసుల శాంతి సమావేశం



**బాలానగర్, ఆగస్ట్ 12 (క్రైమ్ మిర్రర్) :**

వినాయక చవితి నవరాత్రులు సమీపిస్తున్న వేళ శాంతి భద్రతల పరిరక్షణకు బాలానగర్ పోలీసులు సిద్ధమవుతున్నారు. బాలానగర్ సీఐ నర్సింహా రాజు భద్రతా ఏర్పాట్లపై మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈసారి నవరాత్రుల సందర్భంగా మండపాల సంఖ్య పెరిగే అవకాశాన్ని దృష్టిలో పెట్టుకొని, అన్ని కమిటీలను ముందుగానే అప్రమత్తం చేస్తూ సీఐ, డిఐ సక్రమ్ స్వయంగా భద్రతా ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ నేపథ్యంలో బాలానగర్ సీఐ నర్సింహా రాజు అధ్యక్షతన ముందస్తు వినాయక చవితి శాంతి సమావేశం వివిధ మండపాల నిర్వాహకులు, కమిటీ సభ్యులు, పోలీస్ అధికారులు తోకలసి నిర్వహించారు. ఈ సమావేశంలో, వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని నిర్వాహకులు, ప్రజలు పోలీసుల సూచనలు పాటించాలని, ముఖ్యంగా మండపాల నిర్వాహకులు పోలీసులతో సహకరించాలని సీఐ నర్సింహా రాజు కోరారు. ముఖ్యంగా మండపాల ఎత్తు, పొడవు, వెడల్పు, విగ్రహాల పూర్తి సైజును పోలీసులకు ముందుగానే తెలియజేయాలని సూచించారు.

మిగతా 2లో

# షి లీడ్స్ నల్లగొండ బిలీవ్స్..జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

- మహిళా పోలీసు సిబ్బంది,పురుష సిబ్బందితో సమానంగా విధులు
- బ్లూ క్లోట్స్ విధులను ప్రారంభించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్
- ప్రతి పోలీస్ స్టేషన్ పరిదిలో మహిళా పోలీస్ సిబ్బంది బ్లూ కోల్ట్స్ విధులు
- జిల్లాలో పెట్రోలింగ్ బాధ్యతలు నిర్వహించిన మహిళా పోలీసులు



5లో

# నీటి మాటున.. మృత్యు పిలుపు..!

- అక్రమ తవ్వకాలతో పొంచి ఉన్న ప్రమాదం..
- చెరువుల వద్ద ప్రమాద సూచికలు ఎక్కడ..



# తాళాలు వేసిన ఇండ్లలో దొంగతనాలు చేస్తున్న ఇద్దరు దొంగలు అరెస్ట్

- వాహనాలు తనిఖీలు చేస్తుండగా పట్టుబడ్డ దొంగలు
- 5 తులాల బంగారం,119 తులాల వెండి, 1 స్కూటీ 2 సెల్ ఫోన్లు,1 ఇనపరాడు, 45 వేల నగదు స్వాధీనం
- ఆ ఇద్దరి దొంగల పై పలు పోలీస్ స్టేషన్లలో 14 కేసులు నమోదు
- నకిరేకల్ పోలీస్ స్టేషన్ నుంచి మీడియాకు వివరాలు వెల్లడించిన నల్గొండ డిఎస్పి కె.శివరాం రెడ్డి
- ఇట్టి కేసును సేదించిన వారికి జిల్లా ఎస్పీ అభినందనలు



8లో

# శివన్నగూడెం, కిష్టరాయునిపల్లి ప్రాజెక్టుల పేరిట అక్రమ ఇసుక రావాణా..!?

- పర్మిషన్ లు ఉన్నాయంటూ యదేచ్చగా పేరుకుపోతున్న ఇసుక డంప్ లు.
- అడిగే నాదుడే లేడు.. అడ్డు అదుపు లేదు..!
- అర్ధరాత్రుల్లు సైతం ఆగని నిర్మాణపు పనులు..
- పగటి పూటే ఇసుక జాడలు కనిపెట్టి.. ఉదయాన్నే తరలిస్తున్న కాంట్రాక్టర్లు.
- ప్రభుత్వమే మాదంటూ విచ్చలవిడిగా నడుస్తున్న దందా..!?
- పొంగులేటిని బదునాం చేస్తూ అధికారుల నిర్లక్ష్యం.!?

8లో

# కుల్కచర్ల తహసిల్దార్ కార్యాలయంలో అధికారుల నిర్లక్ష్యం

- రిజిస్ట్రేషన్ చేయాలని కోరిన ఓ వ్యక్తిపై అధికారుల దురుసు ప్రవర్తన
- మనస్థాపంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన బాధితుడు
- కోర్టు నోటీసులను అధికారులు లెక్కచేయలేదని బాధితుడి ఆరోపణ
- బాధితులు కామునిపల్లి చిన్న నర్సమ్మ,నందకుమార్





**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** తన పేరుపై భూమి రిజిస్ట్రేషన్ చేయాలని గత కొన్ని రోజులుగా తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న ఓ వ్యక్తి పట్ల రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం వహించడమే కాకుండా ఆ రైతును దురుసుగా ప్రవర్తించడంతో మనోవేదనకు గురైన రైతు ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యయత్నానికి పాల్పడినాడు. ఈ ఘటన వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో చోటుచేసుకుంది. బాధితుడు నందకుమార్ తెలిపిన వివరాల ప్రకారం కుల్కచర్ల మండలం ఘనపూర్ గ్రామానికి చెందిన కామునిపల్లి,రాములు అనే రైతుకు ఐదు ఎకరాల అసైన్డ్ భూమి ఉండగా ఇట్టి భూమిని గతంలో కొందరు కాంగ్రెస్ నాయకులు,బాధితుడు నందకుమార్,తండ్రి కామునిపల్లి రాములు కు మాయమాటలు చెప్పి అట్టి భూమిని కొనుగోలు చేయడం జరిగింది. ఇట్టి భూమిపై కామన్ పల్లి రాములు కుమారుడైన నందకుమార్,కోర్టులో కేసు వేయగా పూర్తి విచారణ అనంతరం నందకుమార్ కు కోర్టు అనుకూలంగా తీర్పు వచ్చింది. కోర్టు నోటీసులు పంపడం జరిగింది. దీంతో అట్టి నోటీసును తీసుకొని తన తండ్రి పేరు పై ఉన్న 5 ఎకరాల సీలింగ్ భూమిని తన తల్లి కామునపల్లి చిన్న నరసమ్మ,పేరుపై చేయాలంటూ కుల్కచర్ల మండల తహసిల్దార్ ను కోరగా అట్టి భూమిని మీరు వేరే వాళ్లకు విక్రయించడం జరిగింది కాబట్టి మీరు కాస్తులో లేకుండా మీకు రిజిస్ట్రేషన్ చేయడం కుదరదు అంటూ స్వయంగా కోర్టు పంపిన నోటీసులను సైతం లెక్కచేయకుండా ఆర్ఐ కాజా పాషా, చేపట్టిన పంచనామా పత్రం ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నాడంటూ బాధితుడు ఆరోపించాడు. తన తండ్రి పేరుపై ఉన్న భూమి వారసత్వంగా మాకు చేయాలి అలా చేయకుండా మీరు కాస్తులో ఉనట్టు మాకు నిరూపిస్తేనే ఆ భూమి మీ పేరుపై చేస్తామని చెప్పడం ఎంతవరకు సమంజసం అంటూ బాధితుడు మండిపడ్డాడు. ఇదంతా రాదంతం తాసిల్దార్ కు తెలిసినప్పటికీ ఏం తెలియనట్టు వ్యవహరిస్తూ... అట్టి భూమిని గతంలో అక్రమంగా కొనుగోలు చేసిన అధికార పార్టీ నాయకులకు కొమ్ముకాస్తున్నాడంటూ ఆరోపించాడు. మరో సారి మంగళవారం నాడు బాధితుడు నందకుమార్ తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి వారసత్వంగా నాకు చేయవలసిన భూమి ఎందుకు చేయడం లేదు మాభూమి మాకు రిజిస్ట్రేషన్ చేస్తారా లేదా అంటూ అధికారులను ప్రశ్నించగా ఒక్కసారిగా ఆగ్రహానికి గురైన ఆర్ఐ తాసిల్దార్,ఇద్దరు కలిసి బాధితుడి పట్ల దురుసుగా ప్రవర్తించడమే కాకుండా రిజిస్ట్రేషన్ చేయను నీకు దిక్కున చోట చెప్పుకో అంటూ బెదిరించడంతో మనోవేదనకు గురైన నందకుమార్,తహసిల్దార్ కార్యాలయం ముందు ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. ఇట్టి విషయం గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు నందకుమార్, చేతుల్లో ఉన్న పెట్రోల్ డబ్బా అగ్గిపెట్టను తీసుకొని తహసిల్దార్ కార్యాలయం నుండి పోలీస్ స్టేషన్ కు తీసుకువెళ్లి తొందరగా పడి నువ్వు ఇలాంటి నిర్ణయం తీసుకోవద్దు నీకు న్యాయం జరిగేలా చూస్తామంటూ పోలీసులు,చెప్పినట్టు బాధితుడు తెలిపాడు,ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి,కోర్టు ఇచ్చిన నోటీసును లెక్కచేయకుండా నాపై దురుసుగా ప్రవర్తించి భయభ్రాంతులకు గురిచేసిన రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకొని మాకు కావలసిన భూమిని మా అమ్మ పేరు మీద పట్ట చేసే విధంగా కృషి చేయాలని బాధితుడు నందకుమార్,జిల్లా సంబంధిత అధికారులను వేడుకుంటున్నాడు.

## వినాయక చవితి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

ఈ సమావేశంలో సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ అన్ని మండపాల నిర్వాహకులు పోలీస్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, పండుగ వేళ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా చూడాలని స్పష్టం చేశారు. విద్యుత్ పనులను అనుభవజ్ఞులైన ఇంజినీర్లచే నిర్వహించాల్సిందిగా, షార్ట్ సర్క్యూట్ల నివారణకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. మండపల వద్ద నూనె దీపాలు వెలిగించినపుడు ఎలాంటి ప్రమాదం జరగకుండా అవసరమైన ఏర్పాట్లు ఉంచాలని సూచించారు. మండపాల వద్ద ఎలాంటి పేలుడు పదార్థాలు, మత్తు పదార్థాలు, జూదం, డీజే సిస్టమ్‌లు వాడరాదని, తప్పనిసరిగా సీసీటీవి కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం డిఐ సక్రమ్ మాట్లాడుతూ ప్రజలకు, మండపాల నిర్వాహకులకు కొన్ని సూచనలు చేశారు. ప్రజలు, మండపాల నిర్వాహకులు అందరూ కలిసి శాంతియుతంగా పండుగను జరుపుకోవాలని, మండపాల నిర్వాహకులు పోలీసులకు పూర్తి సహకారం అందించాలన్నారు. పోలీసులు పేర్కొన్న సూచనలను ప్రతి ఒక్కరూ పాటించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎస్ఐలు సరితా రెడ్డి, హాజీ మియా, వినోద్ కుమార్, ఏఎస్ఐ హనుమయ్య ఇతర సిబ్బంది పాల్గొన్నారు.






## ఘనంగా జాతీయ గ్రంథాలయ దినోత్సవం

**కోదాడ ఆగస్టు 12 ( క్రైమ్ మిర్రర్ ):** కోదాడ కె ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫాదర్ ఆఫ్ లైబ్రరీ సైన్స్ ఇన్ ఇండియా పద్మశ్రీ డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్ 133 వ జయంతి ని పురస్కరించుకొని గ్రంథాలయం విభాగం ఆధ్వర్యం లో జాతీయ గ్రంథాలయ దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివంగత ఎస్ ఆర్ రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హదస రాణి, అధ్యాపక బృందం నివాళుల ర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ డాక్టర్ హదస రాణి మాట్లాడుతూ భారతదేశంలో గ్రంథాలయ ఉద్యమా నికి మూల పురుషుడు ఎస్ ఆర్ రంగనాథన్ అన్నారు. భారతదేశంలో స్వాతంత్రో ద్యమ సమయంలో గ్రంథాలయ ఉద్యమం స్వాతంత్ర ప్రేరణలో ముఖ్య భూమిక పోషించింద న్నారు. విద్యార్థులు కళాశాల గ్రంథాలయం లోని పుస్తకాలను సద్వినియోగం చేసుకొని రాణించి ఉన్నత స్థానాలకు ఎదగాల న్నారు. సాంకేతిక ప్రగతి తో అందిస్తు న్న డిజిటల్ లైబ్రరీ సౌకర్యాన్ని సైతం విద్యార్థులు సెల్ ఫోన్ల ద్వారా ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ చందా అప్పారావు, కళాశాల గ్రంథాల య అధికారి మాతంగి యాకో బు, అధ్యాపకులు నిర్మలా కుమారి, ఎస్.ఎం. రఫీ, పల్లపాటి సైదులు, ఫ్రాన్సిస్, సుమలత, సైదమ్మ, అధ్యాప కేతర సిబ్బంది వేణుగోపాల్, ఇస్మాయిల్, గంగాభవాని తదితరులు పాల్గొన్నారు

## రాజుభూపాల్ గౌడ్ కి సర్వాయ్ సర్ధార్ పాపన్న గౌడ్ జీవిత చరిత్ర పుస్తకాన్ని అందించిన సేవా ఫౌండేషన్ అధ్యక్షులు

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** రంగారెడ్డి జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షుడు రాజుభూపాల్ గౌడ్ కి సేవా ఫౌండేషన్ నరేష్ కుమార్ తన సొంత అన్నఎం.నర్సింహ స్వామి సీనియర్ జర్నలిస్ట్ కొడుకు ఎం.శ్రీనిషాంత్ సీజీఎస్టీ ఇన్స్పెక్టర్, కస్టమ్స్ సీఐ రచించిన, మొఘల్ సైన్యాన్ని, పెత్తం దారుల దొరతనాన్ని అనగదొక్కి గోల్కొండ రాజు గా పీఠమెక్కిన సర్వాయ్ సర్ధార్ పాపన్న గౌడ్ జీవిత చరిత్ర పుస్తకాన్ని అందించిన శంకర్ పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్.నరేష్ కుమార్ బీజేపీ నాయకులు, చందిప్ప మరకత శివలింగనామకరణ భక్తుడు, ఆలయ పనః నిర్మాణ శ్రీకారకుడు, కోటి దీపోత్సవంలో రాష్ట్ర అవార్డు గ్రహీత.



# ఘనంగా విద్యార్థి నాయకుడు ఎరవెల్లి జగన్ జన్మదిన వేడుకలు

- శుభాకాంక్షలు తెలిపిన రామ్ దేవ్ రావు హాస్పిటల్ సీఈఓ డాక్టర్ యోబు, తెలంగాణ జర్నలిస్ట్ లు, విద్యార్థి సంఘాల నాయకులు

**కూకట్ పల్లి, ఆగస్ట్ 12 (క్రైమ్ మిర్రర్) :** డిప్లొమా స్టూడెంట్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, జేఎన్టీయూహెచ్ స్టూడెంట్ జేఏసీ చైర్మన్ ఎరవెల్లి జగన్ జన్మదిన వేడుకలను తెలంగాణ రాష్ట్ర రాజదానిలోని జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయంలో, విద్యార్థులు, నాయకులు, తెలంగాణ జర్నలిస్టులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు హాజరై జగన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఓ దినపత్రిక ఎడిటర్, ఎండి. కే శ్రావణ్ కుమార్ విద్యార్థి నాయకుడు జగన్ ను గజమాలతో వేసి సత్కరించారు. ఈ సందర్భంగా కే శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థి నాయకుడిగా వారి సమస్యలను పరిష్కరించడంలో చూపుతున్న చొరవ విద్యార్థులకు ఎంతో మేలు చేస్తుందన్నారు. రాందేవ్ ఆసుపత్రి సీఈవో యేబు మాట్లాడుతూ.. చిన్నప్పటి నుండే ఎన్నో కష్టాలను ఎదుర్కొని, అణిచివేత నుండి ఎగసిన కొత్త యువ నాయకుడు జగన్ అని, రానున్న రోజుల్లో యువతకు జగనే ఆదర్శం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ విద్యార్థి సంఘాల నాయకులు, కుత్బుల్లాపూర్, కూకట్ పల్లి నియోజకవర్గల ప్రెస్ క్లబ్ నాయకులు పత్రిక ఎండీ చైర్మన్ శ్రవణ్ కుమార్, శేషరెడ్డి , పంతం



వెంకటేశ్వర్లు, దేవేందర్ రాజు, దేవేందర్, జగదీష్, కరణ్ సింగ్, ప్రశాంత్, సూర్య ఉదయం ఛీప్ ఎడిటర్ బాషా షేక్, లక్ష్మణ్ ప్రసాద్, నవీన్ రెడ్డి, సాగర్ రెడ్డి, హరి, రామ్, జేఎన్టీయూహెచ్ విద్యార్థి సంఘాల నాయకులు జవ్వాజి దిలీప్, అశోక్ గౌడ్, తేజ, భానుప్రకాష్, రాహుల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. జగన్ జన్మదిన పురస్కరించుకొని జగన్ అభిమానులు వివిధ ప్రాంతాల్లో అన్నదానాలు చేసి, పేదల ఆకలి తీర్చారు. రాజన్న సిరిసిల్ల, కరీంనగర్ జిల్లాలో విద్యార్థులు మొక్కలు నాటి శుభాకాంక్షలు తెలియజేయగా, వివిధ జిల్లాల్లో డిప్లొమా స్టూడెంట్స్ ఫెడరేషన్ నాయకులు, స్టూడెంట్ జేఏసీ నాయకులు అభిమానులు కేక్ కోసి, మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు.

# జలవిహార్, హెచ్ఎంటి పార్క్ సరిహద్దు గోడను వెంటనే పునర్ నిర్మించాలి

- హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు

**కూకట్ పల్లి, ఆగస్ట్ 12 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని హెచ్ఎంటి పార్కు, జల వాయు విహార్ కాలనీ సరిహద్దు గోడ ప్రస్తుతం కురుస్తున్న భారీవర్షాలకు మరొకసారి కూలిపోయిందన్న సమాచారం మేరకు, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులు, రెండు కాలనీ కమిటీ వారితో కలసి హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు కాలనీల సరిహద్దు గోడలు కూలిపోయినందువలన అధికారులు సత్వరమే పనులు మొదలుపెట్టి మీరు కాలనీల వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సత్వరమే పూర్తి చేయాలని అధికారులకు ఆయన సూచించారు. పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో డివిజన్ లో అత్యవసరం ఉన్న చోట, నిత్యం సమస్యలతో ఉన్న ప్రాంతలలో ప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని తెలియచేశారు. ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని పేర్కొన్నారు. అలానే అభివృద్ధి పనులను



నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని, ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని తెలిపారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, అదే విధంగా హైదర్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్ గా తీర్చిదిథుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ ఏఈ రాజీవ్, కాలనీ అసోసియేషన్ సభ్యులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటిపై మువ్వన్నెల జాతీయ జెండాను ఎగరవేయాలి

**వాజేడు, ఆగస్టు 12, (క్రైమ్ మిర్రర్ న్యూస్):** వాజేడు మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల స్థాయి కార్యకర్తల సమావేశాన్ని పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది జగపతిబాబు అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఓబీసీ



మోర్చా మెంబర్ బోగె చంద్రరావు హాజరై మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఆదేశానుసారం ప్రతి ఒక్కరూ హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగస్వాములై స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా ప్రతి ఇంటి మీద మువ్వన్నెల జాతీయ జెండాను ఎగరవేయాలని, భారతీయ మువ్వన్నెల జెండా గొప్పతనం గురించి అందరికీ తెలిసేందుకు కేంద్ర ప్రభుత్వం హర్ ఘర్ తీరంగ ప్రచార కార్యక్రమాన్ని చేపట్టిందని, ప్రతి పౌరుడిలో లోతైన దేశభక్తిని రగిలించడానికి, మన జాతీయ జెండా యొక్క ప్రాముఖ్యత గురించి ఎక్కువ అవగాహన పెంపొందించడానికి ఈ కార్యక్రమం కృషి చేస్తుందని అన్నారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పథకాలైన ఉచిత రేషన్ బియ్యం పంపిణి, వీది రోడ్ల నిర్మాణం, ఆయుష్మాన్ భారత్ తో ప్రతి భాయతీయుడు 5 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తుందని చెప్పుకొచ్చారు. అలాగే రాబోయే స్థానిక ఎన్నికలలో కమలం జెండా గెలుపొందడం ఖాయమని, దానికి ప్రతి కార్యకర్త సమిష్టిగా పని చేయాలని కార్యకర్తలకి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మాజీ అధ్యక్షుడు కందుల రామ్ కిషోర్, ఉపాధ్యక్షుడు యాలం సుబ్బయ్యా, లొటపెటల నాగరాజు, శేషు, కృష్ణమూర్తి, సాయిబాబు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేద ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుంది

**అర్హులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేసిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్**

**కూకట్ పల్లి, ఆగస్ట్ 12 (క్రైమ్ మిర్రర్) :** కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉండే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం లోని ఫతేనగర్ కి చెందిన పొద్దుటూరి నాగమణి కి భర్త రాధాకృష్ణ 65,000/-రూపాయల చెక్కు, మూసాపేట్ కి చెందిన టీ కే రాజా టి. కుప్పు స్వామి 60,000/- రూపాయల చెక్కు, బాలనగర్ కి చెందిన గుంపు వాసుదేవరావు తండ్రి లక్ష్మీనారాయణ కి 60,000/- రూపాయల చెక్కు, బాలనగర్ కి చెందిన జుబేదా బేగం భార్య మొహమ్మద్ చాంద్ కి 47,500/- రూపాయల చెక్కులు మంజూరైనవి. కూకట్ పల్లి టిపిసిసి ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిదికి ధరకాస్తూ చేసుకోగ 2,32,500/- రూపాయలు మంజురు అయినవి. అట్టి చెక్కులను బండి రమేష్ చేతులమీదుగా మంగళవారం కూకట్ పల్లి నియోజకవర్గం హేమ దుర్గ భవన్ లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, గోపాల్ చౌదరి, కర్కే నాగరాజ్, సలీం, సోను ,శ్రీనివాస్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## తులసి నగర్ లో స్థానిక సమస్యలపై పర్యటించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

**కూకట్ పల్లి, ఆగస్ట్ 12 (క్రైమ్ మిర్రర్) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో ఇటీవల కురిసిన భారీ వర్షాలతో తులసి నగర్ లో వరద నీరు పొంగి రోడ్ల మీద ప్రవహిస్తూ కాలనీ వాసులకు ఇబ్బందిగా ఉందన్న విషయం తెలుసుకున్నా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జిహెచ్ఎంసి ఇంజినీరింగ్ విభాగం, జల మండలి అధికారులతో కలిసి సమస్యను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఊట నీరు పొంగి డ్రైనేజీ లైన్ గుండా రోడ్లపైకి ప్రవహించడంతో నీరుతో పాటు మట్టి కూడా రోడ్డుపైకి వచ్చి కాలనీ వాసులకు సమస్య ఏర్పడిందని అన్నారు. వెంటనే వరద నీటి ప్రవాహాన్ని, రోడ్డుపై ఉన్న మట్టిని కూడా తొలగించి శుభ్రం చేయాలని సంబంధిత అధికారులకు తెలియచేసారు. ఇప్పుడున్న డ్రైనేజీ లైన్ చిన్నగా ఉండి నివాసాలు పెరగడంతో నిత్యం నిండిపోయి సమస్య ఏర్పడుతుందని, తొందరలో పెద్ద లైన్ నిర్మించి సమస్యకు శాశ్వత పరిష్కరం చూపిస్తామని అన్నారు. కార్యక్రమంలో ఎ.ఇ శ్రావణి, సమ్మారెడ్డి, మల్లేష్ గౌడ్, రమేష్, పోశెట్టిగౌడ్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, సూపర్వైజర్ శివ తదితరులు పాల్గొన్నారు.



# వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

**గుండాల తాసిల్దారి ఎస్ హరికృష్ణ**



**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** మండలంలోని రైతులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భారీ వర్షాలు ఉన్నట్టు వాతావరణ శాఖ చెబుతుందని తాసిల్దారి ఎస్. హరికృష్ణ మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పాడుపడ్డ లేద పగుళ్లు ఉన్న ఇండ్లలో ఉండకూడదని అత్యవసర పరిస్థితులులో తప్ప బయటకి వెళ్ళరాదని విద్యుత్ స్తంభాలు తెగిన వైర్లు దగ్గర చెట్లు విరిగిపడే ప్రమాదాలు గతంలో చూసామని కావున ప్రతి ఒక్కరు వ్యక్తిగత జాగ్రత్తలు తప్పనిసరిగా తీ స ం కో వా ల ని సూచించారు, వాగులు వంతెనలు నదులు దాటకూడదని వర్షపు నీరు ఎక్కువగా చేరిన ప్రాంతాలలో నడవరాదని చిన్నారులు వృద్ధులు గర్భిణీలు బయటకు వెళ్లకూడదని తాగు నీటిని మరిగించి మాత్రమే ఉపయోగించాలని రక్షిత ప్రదేశాల్లో ఉండి తగిన జాగ్రత్తలు పాటించాలని అత్యవసరమైతేనే బయటకు వెళ్లాలని తాసిల్దారు ఎస్ హరికృష్ణ కృష్ణ మండల ప్రజలను కోరారు.




# సోలార్‌తో విద్యుత్ ఖర్చులు తగ్గే దిశగా మునిసిపల్ అడుగులు

**మిర్యాలగూడ, ఆగస్టు 12(క్రైమ్ మిర్రర్):** ప్రభుత్వ కార్యాలయాల్లో సౌర విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించేందుకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఇచ్చిన ఆదేశాల మేరకు మిర్యాలగూడ మునిసిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్ చర్యలు ప్రారంభించారు. మునిసిపల్ కార్యాలయ భవనం మూడో అంతస్తులో సోలార్ ప్లేట్లు ఏర్పాటు చేసేందుకు అవసరమైన స్థలాన్ని అధికారులు పరిశీలించారు. అదేవిధంగా, కార్యాలయానికి రోజువారీ విద్యుత్ అవసరం, వినియోగ ఖర్చులపై లెక్కలు వేశారు. ప్రస్తుతం మునిసిపల్ కార్యాలయానికి నెలసరి విద్యుత్ బిల్లు రూ. 23,000 నుండి రూ. 30,000 వరకు ఉండగా, సంవత్సరానికి ఇది రూ. 2.50 లక్షల నుండి రూ. 3 లక్షల వరకు చేరుతోంది. సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుతో ఈ ఖర్చులను గణనీయంగా తగ్గించే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఈ పరిశీలనలో మునిసిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకన్న, విద్యుత్ టూ టౌన్ అసిస్టెంట్ ఇంజనీర్ రవీందర్ రెడ్డి పాల్గొన్నారు. అదే విధంగా, ప్రధాన రహదారి మరియు సాగర్ రోడ్డుపై ఏర్పాటు చేసిన బట్టర్ ఫ్లై లైట్లకు కూడా సౌర విద్యుత్ సరఫరా చేసే అవకాశాలను పరిశీలిస్తున్నామని కమిషనర్ శ్రీనివాస్ తెలిపారు.



# షి లీడ్స్ నల్లగొండ బిలీవ్స్..జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**క్రైమ్ మిర్రర్ నల్గొండ బ్యూరో:** మహిళా పోలీస్ సిబ్బంది అంటే కేవలం పోలీస్ స్టేషన్లో రిసెప్షన్, రికార్డు వర్క్, సీసీటీఎన్ఎస్, టెక్ టీమ్ లాంటి విధులకే పరిమితం కాదని, ప్రస్తుత సమాజంలో జరుగుతున్న నేరాలను దృష్టిలో ఉంచుకొని మహిళ పోలీస్ సిబ్బంది,పురుష సిబ్బందితో సమానంగా ప్రజల్లోకి వెళ్లి క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యలు తెలుసుకుంటూ బాధితులకు బరోసా కల్పిస్తూ తక్షణ చర్యలు తీసుకోవాలనే ఉద్దేశ్యంతో,షి లీడ్స్ నల్లగొండ బిలీవ్స్ నినాదంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ అన్నారు. మంగళవారం నల్గొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో షి లీడ్స్ నల్గొండ బిలీవ్స్ అనే నినాదంతో మహిళా పోలీస్ సిబ్బంది బ్లూ క్లోట్స్ విధులను ఆయన ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...మహిళా పోలీస్ సిబ్బంది అంటే కేవలం పోలీస్ స్టేషన్లో రిసెప్షన్, రికార్డు వర్క్, సీసీటీఎన్ఎస్, టెక్ టీమ్ లాంటి విధులకే పరిమితం కాకుండా పోలీసు సంబంధిత అన్ని విధులు క్రైమ్ సంబంధిత, నేర పరిశోధన, కమ్యూనిటీ పోలిసింగ్, బ్లూ క్లోట్స్, నైట్ పెట్రోలింగ్,పిటిషన్ ఎంక్వయిరీ, కోర్ట్ డ్యూటీ, సమాన్స్, మెడికల్ డ్యూటీ, వెహికల్ చెకింగ్, ఎస్కార్ట్ డ్యూటీ, ట్రాఫిక్ డ్యూటీ లు, డయల్ 100, విలేజ్ పోలీస్ ఆఫీసర్,బందోబస్త్ డ్యూటీ ల లాంటివి అన్ని విధులు నిర్వర్తించేలా చర్యలు తీసుకోవడం జరిగుతుందని అన్నారు. అలాగే వారిలో




ఆత్మవిశ్వాసం పెంచుటకు సెల్ఫ్ డిఫెన్స్ లాంటి శిక్షణలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాగంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిదిలో మహిళా పోలీస్ సిబ్బంది బ్లూ కోల్ట్స్ విధులు నిర్వహించడం జరుగుతుందనీ జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ మౌనిక ఐపీఎస్,అడిషనల్ ఎస్పీ రమేష్, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, ఏ.ఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, ఎస్.బి సిఐ రాము, 2 టౌన్ సిఐ రాఘవరావు, ట్రాఫిక్ సీఐ మహాలక్ష్మయ్య, ఆర్.ఐలు సూరప్ప నాయుడు,సంతోష్,శ్రీను మహిళా ఎస్.ఐలు శ్రావణి,విజయ బాయి మహిళా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు...

# నీటి మాటున.. మృత్యు పిలుపు..!





**కేశంపేట (క్రైమ్ మిర్రర్):** గ్రామ సమీపంలో ఉండే నీటి వనరులైన చెరువులు, కుంటలు, క్వారీ గుంతలు,వాగులు పలువురి పాలిట మృత్యుకుహరాలుగా మారాయి. చేపల వేటకు వెళ్లి కొందరు.. చెరువుల్లో లోతు గుర్తించక మరికొందరు.. ఈతకని వెళ్లి కొందరు ఇలా మృత్యువాత పడుతుండడంతో పలు కుటుంబాల్లో కన్నీటి వేదనను నింపుతున్నాయి. కేశంపేట మండల వ్యాప్తంగా ఇలాంటి పలు సంఘటనలు ఆజీవం చోటుచే సుకోవడం గమనార్హం. వర్షాకాలం కావడంతో ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురిసి చెరువులు,కుంటలు నిండుకుండలా నిండి అలుగు పోస్తున్నాయి. కానీ కొంతమంది చేపల వేటకని, చెరువులు, కుంటలు నిండడంతో చూడడానికి వెళ్లి భారీ గుంతల ఉండడంతో చెరువులోకి దిగి ప్రమాదాల బారిన పడే అవకాశాలు మెండుగా ఉన్నాయని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. మండలంలోని సంతాపూర్ గ్రామంలో గత పది రోజుల క్రితం గ్రామానికి చెందిన యాలాల రాజేష్ (38) నాగుల చెరువులో చేపల వేటకు వెళ్లి నీట మునిగి మృత్యు పాలయ్యాడు. పుట్టోనిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని కంకరాల తండాకు చెందిన ఇంటర్ విద్యార్థి నితిన్(18) తన స్నేహితులతో కలిసి పుట్టోని గూడెం క్వారీలో ఈత కోసం వెళ్లి లోతైన గుంతలలో గల్లంతయ్యి చనిపోయాడు. అదేవిధంగా కొండారెడ్డిపల్లి పెద్ద చెరువులో గత ఏడాది ఒక వ్యక్తి చెరువులో పడి చనిపోయాడు. ఇలా మండలంలో చాలా సంఘటనలు లేకపోలేదు. ఇకపోతే మండలంలో కేశంపేట, లేమామిడి, తొమ్మిది రేకుల, లింగంధన కాకునూర్, పాటిగడ్డ, అల్వాల వాగులలో రాత్రి వేళలో అక్రమంగా ఇసుక రవాలను కొనసాగిస్తారు ఆ వాగులలో భారీ మొత్తంలో గుంతలను తీసి వదిలేసిన సంఘటనలు కోకోల్లాలు. వర్షాకాలం కావడంతో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురవడంతో చెరువులు అలుగు పోసి వాగులు సాగుతున్నాయి. కొంతమంది రైతులు, ప్రజలు వాగులు దాటాలంటే భారీ గుంతల ఉండడంతో బాధ ఆగరామ్య గోచరంగా పరిస్థితి ఏర్పడింది.

**ఎందుకిలా..?**

వేసవిలో చెరువుల్లో జేసీబి, పొక్లెయి న్లతో పెద్దపెద్ద గోతులు తవ్వి మట్టిని భారీ ఎత్తున తరలించడం ప్రమాదాలకు కారణమవుతున్నాయని పలువురు పేర్కొంటున్నారు. చెరువులో నుంచి అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా మట్టిన తవ్వి పొలాలు, గృహాలకు, వెంచర్లకు మట్టిని తరలించారు. మండలంలోని చెరువుల్లో భారీగా అక్రమంగా మట్టితోవ్వకాలు సమయంలో అటువైపు కన్నెత్తి చూడక పోవటంతో బారీ కందకాలు తవ్వి మట్టిని తరలించారు. ఇలా మట్టిని తరలించడంలో పలు ప్రమాదాలకు కారణాలవుతున్నాయని ఆయా గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో ఆయా చెరువులో భారీ గోతులు ఉండడంతో రైతులు పిల్లలు ప్రజలు చెరువుల వద్దకు వెళ్లి ఎలాంటి ప్రమాదాలు గురవుతారని ఎప్పుడు ఎలాంటి ప్రమాద వార్త వినవలసి వస్తుందని భయాందోళన గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాలలో ఆయా చెరువుల వద్ద ప్రమాద సూచికలను ఏర్పాటు చేసి గ్రామాల్లో దండోరాలు వేసి,ప్రజలకు, విద్యార్థులకు రైతులకు అవగాహన కల్పించవలసిందిగా కోరుతున్నారు.

# వర్షాలకు ఇళ్లు కూలిన కుటుంబాలకు ప్రభుత్వపరంగా సహాయ సహకారాలు అందించాలి





▫ మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ నాయకులు

**గండిపేట్(క్రైం మిర్రర్):** వర్షాలకు కూలిపోయిన ఇళ్ల బాధితులకు ప్రభుత్వపరంగా సహాయ సహకారాలు అందజేయాలని మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ కార్యాలయంలో మేనేజర్ శ్రీధర్‌కు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ మణికొండ మున్సిపాలిటీ పరిధిలో మేఘాల విస్ఫోటనం వలన ఉరుములతో కూడిన భారీ వర్షపాతం నమోదు కావడం అందుకు తగ్గట్లు డ్రైనేజీ సదుపాయం లేకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. స్థానికంగా ప్రఖ్యాతి గాంచిన శివాలయం ప్రహరీగోడ పటిష్టమైన స్థాయిలో లేకపోవడం వలన కూలడం, పరిణామంగా నాలుగు ఇండ్లు నేలమట్టం కావడం జరిగిందన్నారు. ఈ కుటుంబాలు కట్టుబట్టలతో బయట పడడం జరిగిందనది వారికి ప్రభుత్వం పరంగా ఆదుకోవాలన్నారు. ఇండ్లు కట్టుకోవడానికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఎండోమెంట్ అధికారులు ఈ విషయమై ప్రత్యేక చర్యలు తీసుకోవలని ప్రహరీ గోడ కూలడంపై ఉన్నత స్థాయి అధికారులు చేపట్టిన చర్యలు ప్రజలకు తెలపాలని వాతావరణ శాఖ అధికారులు జారీ చేసిన హెచ్చరికల ప్రకారం మళ్లి వర్ష సూచనలు ఉన్నదని లుకలుకగా మారిన మిగిలిన ఆలయ ప్రహరీగోడ వర్ష ప్రభావం వలన మళ్లి కూలవచ్చుని అందుకు సంబంధించి ఆలయ నిర్వహకులు ప్రహరీ గోడ పటిష్టముగా కట్టడం చేపట్టాలని, ఇల్లు కోల్పోయిన వారికి నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ప్రధాన కార్యదర్శి గుట్టమీది నరేందర్,బొమ్ము ఉపేంద్రనాథ్‌రెడ్డి, బాబురావు, బండమీది మల్లేష్, సుమన్, సంగం శ్రీకాంత్, యాలాల కిరణ్, భానుచందర్, షేక్ ఆరిఫ్, సుమనళిని, చెరుకూరి బాలాజీ, సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

# వర్సిటీలో ఘనంగా జాతీయ గ్రంథపాలకుల దినోత్సవం



**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మంగళవారం జాతీయ గ్రంథపాలకుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రాజేంద్రనగర్ లోని నాలెడ్జ్ మేనేజ్మెంట్ సెంటర్లో జరిగిన కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు, నాలెడ్జ్ మేనేజ్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు. పద్మశ్రీ ఎస్సార్ రంగనాథన్ 133వ జయంతిని పురస్కరించుకొని జాతీయ గ్రంథ పాలకుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా యూనివర్సిటీ లైబ్రేరియన్ డాక్టర్ వివేకవర్ధన్ జాతీయ గ్రంథపాలకుల దినోత్సవ ప్రాధాన్యత గురించి వివరించారు. నాలెడ్జ్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అందుతున్న వివిధ సేవలను ఆయన వివరించారు. యూనివర్సిటీ లైబ్రరీ సేవలు గురించి విద్యార్థులు ఈ సందర్భంగా పంచుకున్నారు. డిజిటల్ మాధ్యమాలు ఎన్ని అందుబాటులోకి వచ్చిన గ్రంథాలయాల యొక్క ప్రాధాన్యత ఏమాత్రం తగ్గలేదని యూనివర్సిటీ డీన్ ఆఫ్ అగ్రికల్చర్ డాక్టర్ ఝాన్సీ అన్నారు. గ్రంథాలయ సేవలను విద్యార్థులంతా విరివిగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు డాక్టర్ బలరాం, డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ ఈశ్వరి, డాక్టర్ శశికళ తో పాటు, విద్యార్థులు లైబ్రరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ లైబ్రరీ సైన్స్ డాక్టర్ ఎన్ పి రవికుమార్ వందన సమర్పణ చేశారు.

# వాహనాదారులకు, ప్రజలకు ఇబ్బందులు లేకుండా రోడ్లకు మరమ్మత్తులు చేపట్టాలి

**గండిపేట్(క్రైం మిర్రర్):** కురుస్తున్న వర్షాల కారణంగా ఏర్పడ్డ గోతుల్లో ప్రయాణికులు వెళ్లేందుకు అవస్థలు పడుతున్నారని బడ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ అన్నారు. మంగళవారం కార్పొరేషన్ కమీషనర్ శరత్‌చంద్రతో కలిసి ద్వారకానగర్, బ్యాంక్ కాలనీ, యాదవ మిత్ర కాలనీ, షిర్డిసాయిబాబా కాలనీ, వికాస్ నగర్ కాలనీ, ప్రశాంత్‌నగర్ కాలనీ, సూర్యోదయ కాలనీ, బాలాజీనగర్ కాలనీ, బృందావన్ కాలనీ రోడ్లను పర్యటించి పర్యవేక్షించారు. ఆయన మాట్లాడుతూ బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వర్షాల కారణంగా రోడ్లు దెబ్బతిన్నాయన్నారు. దీంతో ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. ఇదే విషయాన్ని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన వెంటనే అధికారులకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారన్నారు. త్వరితగతిన మరమ్మత్తు పనులు చేసి ప్రజల ఇబ్బందులు తీర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ జి.యాదయ్య, ఏఈఈ వి.రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాల జోలికి వస్తే సహించేది లేదు

**గండిపేట్(క్రైం మిర్రర్):** దేవాలయాల జోలికి వస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జ్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు డివిజన్ బీజేపీ నాయకులతో కలిసి ఛలో బంజారాహిల్స్ పెద్దమ్మ తల్లి దేవాలయానికి బయలుదేరే క్రమంలో పోలీస్ అధికారులు ఆయనను అడ్డుకొని బలవంతంగా హౌస్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులను తాను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. అధికార పార్టీ నాయకుల ఆదేశాలతో పోలీసులు ఇలా దౌర్జన్యంగా బీజేపీ నాయకులను అడ్డుకొని హౌస్ అరెస్టు చేయడం సమంజసం కాదన్నారు. రాష్ట్ర ప్రజలందరూ అన్ని గమనిస్తున్నారని త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పాండుయాదవ్, మాజీ అధ్యక్షులు అడికే జనార్ధన్, రావుల భాస్కర్, బబ్లూ, బుచ్చిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ఎన్ను శంకర్‌రెడ్డి, పాప్పుట్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

**గండిపేట్(క్రైం మిర్రర్):** పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర సూచించారు. కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ ఆదేశాల మేరకు 100 రోజుల ప్రణాళిక ఒక మార్పు అభివృద్ధికి మలుపు కార్యక్రమంలో భాగంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. 17వ డివిజన్‌లోని సూర్యోదయ కాలనీలో తడి, పొడి, హానికర చెత్తపై కాలనీ ప్రజలకు అవగాహన కల్పించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించి అవసరమైన సలహాలు, సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ జి.యాదయ్య, ఏఈఈ వి.రాజ్‌కుమార్, జి.వెంకట్‌రెడ్డి, వార్డు ఆఫీసర్, బిల్ కలెక్టర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, ఆర్‌పీలు, శానిటరీ జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# సీతారాం ఏచూరి ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలి

▫ రాజేంద్రనగర్ మండల సీపీఎం పార్టీ మండల కార్యదర్శి జాజాల రుద్రకుమార్

▫ కాటేదాన్‌లోని కార్యాలయంలో సీతారాం ఏచూరి జయంతి

**గండిపేట్(క్రైం మిర్రర్):** కాటేదాన్‌లో సీతారాం ఏచూరి జయంతి కార్యక్రమాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. జిఎం కురుమయ్య అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి రాజేంద్రనగర్ మండల సీపీఎం పార్టీ మండల కార్యదర్శి జాజాల రుద్రకుమార్ హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ సీతారాం ఏచూరి 1952 ఆగస్టు 12%-% 2024 సెప్టెంబర్ 12 వరకు కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా(మార్క్సిస్టు) ప్రధాన కార్యదర్శిగా, ప్రముఖ భారత దేశ రాజకీయ నాయకుడు, కమ్యూనిస్టు యోధుడు, భారత కమ్యూనిస్ట్ పార్టీ పోలిట్‌బ్యూరో పార్లమెంటరీ వర్గపు నాయకుడు, విశాఖపట్నంలో జరిగిన సిపిఎం మహాసభలోక్ల ఆయన పార్టీ ఐదో ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైయ్యారన్నారు. సీనియర్‌కామ్రేడ్ ఎస్.రామచంద్రన్ పిల్లై పోటీ నుంచి వైదొలగడంతో సీతారాం ఎన్నికైనట్లు పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రకాష్ కారత్ ప్రకటించారన్నారు. నిరంతరం ప్రజల్లో ఉంటూ వారి సమస్యల పరిష్కారంలో ఆయన ముందుండి పోరాటం చేశారన్నారు. అలాంటి మహనీయులను ఆదర్శంగా తీసుకోని యువత ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు జి.ఎం.కురుమయ్య, పి.భాస్కర్, బి.వెంకటయ్య, పార్టీ సభ్యులు ఎం.తిరుమలేష్, ఎస్. శ్రీశైలం, అంజయ్య, గోపాల్, బాపురెడ్డి, రాములు, ప్రవీణ్, సచిన్, శశికాంత్, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.



# ఉరి వేసుకోని ఇంజనీరింగ్ విద్యార్థి ఆత్మహత్య

**గండిపేట్(క్రైం మిర్రర్):** ఇంజనీరింగ్ విద్యార్థి ఉరి వేసుకోని ఆత్మహత్య చేసుకున్న సంఘటన నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నార్సింగి గ్రామానికి చెందిన బి.సుష్మిత(18) ఇబ్రహీంబాగ్‌లోని వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో చదువుకుంటూ హాస్టల్‌లో ఉంటుంది. సోమవారం ఆమె రూమ్‌మెట్ అర్చన తలుపు తెరిచేందుకు ప్రయత్నించగా గడియపెట్టి ఉందన్నారు. వెంటనే వార్డెన్‌కు సమాచారం అందించడంతో తెలుపులు తెరిచి చూడగా సుష్మిత ఫ్యాన్‌కు ఉరి వేసుకోని కనిపించిందన్నారు. వెంటనే కుటుంబ సభ్యులకు పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకోని మృతదేహాన్ని కిందకు తీసి పోస్టుమార్టం నిమితత ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.

# ఎంజీఐటీలో సైన్స్, స్పిరిచ్చువాలిటీ(ఆధ్యాత్మికత), అండ్ లీడర్‌షిప్ అనే అంశంపై సదస్సు



**గండిపేట్(క్రైం మిర్రర్):** మహాత్మాగాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలోని యూనివర్సల్ హ్యూమన్ వాల్యూస్ సెల్, ఎన్ఎస్ఎస్ యూనిట్ సంయుక్తంగా ఇస్కాన్ వారి హరేకృష్ణ మూవ్‌మెంట్‌తో కలిసి సైన్స్, స్పిరిచ్చువాలిటీ(ఆధ్యాత్మికత), అండ్ లీడర్‌షిప్ అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అక్షయపాత్ర ఫౌండేషన్ అధ్యక్షుడు సత్యగౌర చంద్రహాస ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఆయన మాట్లాడుతూ నాయకత్వ లక్షణాలు సైన్స్, టెక్నాలజీతో ఆధ్యాత్మికతను అనుసంధానించినప్పుడు మాత్రమే స్యామవుతుందన్నారు. నిరంతర అభ్యసన ప్రక్రియ ద్వారా ఎప్పటికప్పుడు నైపున్యాలను మెరుగుపరుచుకోవడం ప్రాముఖ్యతను ఆయన వివరించారు. ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ సర్వతోముఖాభివృద్ధికి మనం ఆధ్యాత్మిక మార్గాన్ని అనుసరించాలని పునరుద్ఘాటించారు. ప్రస్తుత రోజుల్లో ఆధ్యాత్మికత ఎంత ముఖ్యమో ఆయన వివరించారు. మన పూర్వీకులు, ఋషులు అందించిన జ్ఞానాన్ని మనం మర్చిపోకూడదన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు. రాబోయే కృష్ణాష్టమి సందర్భంగా ఇస్కాన్ సభ్యులు, ఎంజీఐటీలోని కల్చరల్ క్లబ్‌ల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు.




# చివరి భూములకు నీరు అందించాలి

**లిఫ్టులకు ప్రత్యేక విద్యుత్ లైన్లు ఏర్పాటు చెయ్యాలి**

**పాదూరి శశిధర్ రెడ్డి**



**మిర్యాలగూడ, ఆగస్టు 12(క్రైమ్ మిర్రర్):** నాగార్జునసాగర్ ఎడమ కాల్వ ఆయకట్టు పరిధిలోని ఎత్తిపోతల పథకాల చివరి భూములకు సాగునీరు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలంగాణ లిఫ్ట్ రైతుల సంఘం అధ్యక్షుడు పాదూరి శశిధర్ రెడ్డి డిమాండ్ చేశారు.మంగళవారం మిర్యాలగూడలో విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన గతంలో లిఫ్టులకు మరియు వ్యవసాయ బావుల మోటర్లకు ఒకటే విద్యుత్ లైన్ ఉండటంతో లిఫ్టులకు రోజుకు 9 గంటలే విద్యుత్ అందేదని,దాంతో చివరి ఆయకట్టుకు నీరు అందకుండా పంట పొలాలు బీడ్లుగా మిగిలిపోయేవని తెలిపారు. రైతు సంఘాల పోరాటాల ఫలితంగా అప్పటి ప్రభుత్వం ఎన్‌ఎస్పీ శాఖ నిధులతో ప్రతి లిఫ్టుకు సబ్‌స్టేషన్ నుంచి ప్రత్యేక లైన్లు ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు.ఆ నిర్ణయం వల్ల కొంతకాలం వరకు చివరి భూములకు నీరు అందింది. కానీ 2022..23లో సాగర్ ప్రాజెక్టులో నీరు లేని సమయంలో, విద్యుత్ అధికారులు మళ్లీ వ్యవసాయ ట్రాన్స్ఫార్మర్ల లైన్లపైనే లిఫ్టులను కలిపి, ప్రత్యేక లైన్లను తీసివేశారు. మా అభ్యంతరాలపై 'మీకు కావాల్సింది కరెంటే గదా' అనే నిర్లక్ష్య సమాధానం ఇచ్చారు" అని శశిధర్ రెడ్డి ఆరోపించారు.ఈ నిర్లక్ష్యంతో లిఫ్ట్ రైతులు నిరంతర కరెంటు లేక ఇబ్బందులు పడుతున్నారని, ఫలితంగా చివరి ఆయకట్టుకు నీరు అందక, భూములు మళ్లీ బీడ్లుగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.లిఫ్టులకు ప్రస్తుతం ఉన్న వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు తొలగించి, ప్రత్యేక లైన్లు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. "అధికారులు వెంటనే స్పందించకపోతే, రాష్ట్ర వ్యాప్తంగా లిఫ్ట్ రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతాం" అని హెచ్చరించారు.ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా నాయకుడు కందుకూరి రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు పిలుట్ల సైదులు, భాషా తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి కి వ్యతిరేకంగా విద్యార్థులు ఉద్యమించాలి.

**ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు**

**ఇరుగురాల భూమేశ్వర్...!**



**జగిత్యాల జిల్లా ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ 90ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక ఎస్ కె ఎన్ ఆర్ జూనియర్ కళాశాల ముందు అఖిల భారత విద్యార్థి సమైక్య జెండా ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు ఇరుగురాల భూమేశ్వర్ ముఖ్య అతిథిగా హాజరయ్యి జెండా ఆవిష్కరణ చేసి ఏఐఎస్ఎఫ్ విద్యార్తి నాయకులకు స్వీట్లు పంపిణీ చేసి మాట్లాడుతూ 1936 ఆగస్టు 12 న ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం లక్నో బెనారస్ లో ఏఐఎస్ఎఫ్ ఏర్పాడి నేటికి 90 ఏళ్ళు అయింది చదువుతూ పోరాడు చదువుకై పోరాడు అని నినదించి స్వాతంత్ర్య పోరాటాల్లో పాల్గొనీ తెలంగాణ తొలి దశ మలి దశ ఉద్యమంలో పాల్గొని పోరాడిన చరిత గల భారత దేశ మొట్ట మొదటి ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని 90వ వసంతం ల్లోకి అడుగుపెడుతుందని. ఏఐఎస్ఎఫ్ జెండాను విద్యార్థులు తమ హక్కుగా చేర్చుకొని విద్య వ్యతిరేక పోరాటాలు చేయాలని పిలుపు ఇచ్చారు. ఒకవైపు ప్రభుత్వం అరకొర నిధులు ఇచ్చి విద్యను నిర్లక్ష్యం చేస్తుంటే మరో వైపు విచ్చలవిడిగా గంజాయి సరఫరా జరుగుతున్న అధికార యంత్రాంగం దాన్ని నియంత్రణ చేయడం లో విఫలము అవుతుంది ఇది కొంత మంది విద్యార్థుల పై తీవ్రంగా ప్రభావం పడుతుంది అని ఆవేదన వ్యక్తం చేశారు విద్యార్థులు గంజాయికి వ్యతిరేకంగా పోరాడాలని భవిష్యత్తు సమర శిల పోరాటాలకు విద్యార్థులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు వెన్న మహేష్ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అక్రమాలీక్ ఉపాధ్యక్షులు మంద రాకేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ భుక్య భరత్ రాథోడ్ వేణు సంజయ్ రేవంత్ సాయి హర్ష నిఖిల్ మణి దీప్ సోహైల్ సాహిబ్ సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతే ప్రాణరక్షణ

**మిర్యాలగూడ, ఆగస్టు 12(క్రైమ్, మిర్రర్ ):** ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించి, రోడ్డు ప్రమాదాలను నివారించాలని మిర్యాలగూడ రూరల్ సీఐ పి.ఎన్.డి. ప్రసాద్ పిలుపునిచ్చారు.మంగళవారం రాత్రి మిర్యాలగూడ మండలంలోని కిష్టాపురం, గూడూరు గ్రామాల్లో ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు "మిషన్ ఆర్ఆర్ఆర్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో రూరల్ ఎస్ఐ ఎం. లక్ష్మయ్య, నల్గొండ డిటీఆర్బి కే.ఎం. రాజు, జాగృతి కళాబృందం ఇన్‌చార్జి హెడ్ కానిస్టేబుల్ హుసేన్, ఇఎంఆర్ఐ డాక్టర్ సైదులు, స్వప్న, డిటీఆర్బి సిబ్బంది, రూరల్ పిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.సుమారు 150 మంది గ్రామస్తులకు రోడ్డు ప్రమాదాల కారణాలు, వాటి నివారణ చర్యలు, అత్యవసర సేవల వినియోగం, హెల్మెట్ మరియు సీటుబెల్ట్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.సీఐ ప్రసాద్ మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటిస్తే ప్రాణాలను కాపాడుకోవచ్చు.నిర్లక్ష్యం ఒక్క క్షణం ప్రాణాలను బలి తీసుకుంటుంది అని హెచ్చరించారు.





## రైతులు,ప్రజలకు ఇబ్బందులు లేకుండా విద్యుత్ సరఫరా చేయాలి...

**విద్యుత్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి**

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** రైతులకు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా విద్యుత్తు సరఫరా చేయాలని పరిగి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి విద్యుత్ అధికారులకు సూచించారు. వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలోని ప్రజా భవన్ (ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం)లో మంగళవారం పరిగి నియోజకవర్గంలోని విద్యుత్ సరఫరా సమస్యలపై అన్ని మండలాల విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ మండలాల్లోని గ్రామాల ప్రజలు లిఖితపూర్వకంగా తమ గ్రామాల విద్యుత్ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వాటిని పరిశీలించి, సంబంధిత అధికారులకు అందించి, ప్రజల యొక్క విద్యుత్ సమస్యను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. వర్షాకాలంలో విద్యుత్ అధికారులు అప్రమత్తంగా ఉండి, రైతులు ప్రజలకు ఎలాంటి అంతరాయం కలగకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఫ్తుఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఎస్ఈ, డిఈఈ, ఎండి.ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## తాళాలు వేసిన ఇండ్లలో దొంగతనాలు చేస్తున్న ఇద్దరు దొంగలు అరెస్ట్

**క్రైమ్ మిర్రర్ నల్గొండ బ్యూరో:** పట్టపగలు తాళాలు వేసిన ఇంటి తాళాలు పగుల గొట్టి ఇండ్ల లోకి ప్రవేశించి బంగారం, వెండి, నగదు, సెల్ ఫోన్ లు మరియు స్కూటీ ని దొంగిలించుకొని పోతున్న ఇద్దరు దొంగలను మంగళవారం నకిరేకల్ పోలీసులు అరెస్టు చేసినట్లు నల్గొండ డిఎస్పి కె శివరాంరెడ్డి తెలిపారు. నల్గొండ జిల్లా నకిరేకల్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పి ఇట్టి వివరాలను వెల్లడించారు.. తేది 03.07.2025 రోజున నకిరేకల్ టౌన్ లోని చీమలగడ్డ కాలని కి చెందిన పరడ సుమలత భర్త మురళి గారు ఉదయం 07:00 గంటల సమయంలో తన ఇంటికి తాళం వేసి కూలీ పనికి పోగా, తన కూతురు ఒక్కతే ఇంటివద్ద ఉంది, సుమారు 1130 గంటల సమయం లో తన కూతురు ఆడుకోవడానికి ఎదురింటికి పోయి, తిరిగి సుమారు 12. 30 గంటల సమయం లో ఇంటికి వచ్చే సరికి వారి ఇంటి రూము, తన అన్నయ్య రూము, మరియు తల్లిదండ్రుల రూము ల తాళాలు పగుల గొట్టి తలుపులు తెరచి వుండి, అట్టి మూడు రూముల్లో బీరువాలలో వున్న బంగారు, వెండి ఆభరణాలు మరియు కొంత నగదు ను గుర్తు తెలియని దొంగలు దొంగిలించుకొని పోయినారు. ఇట్టి విషయం పై నకరేకల్ పోలీసు స్టేషన్ లోబాధితురాలి పరడ సుమలత పిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగింది. నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపిఎస్ సూచనల మేరకు, నల్గొండ డిఎస్పి కె. శివరాం రెడ్డి పర్యవేక్షణలో,నకరేకల్ సిఐ పి.రాజశేఖర్ ఆద్వర్యంలో నకరేకల్ ఎస్ఐ లచ్చి రెడ్డి మరియు వారి సిబ్బంది నాలుగు టీమ్ లుగా ఏర్పడి కేసును సేదించడం జరిగిందన్నారు.

## శివన్నగూడెం, కిష్టరాయినిపల్లి ప్రాజెక్ట్ ల పేరిట అక్రమ ఇసుక రావాణా..!?





**నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్)::** అధికార పార్టీ మనది.. పొంగులేటి అండ మనదంటూ, శివన్నగూడెం ప్రాజెక్ట్ అధికారులు చేస్తున్న రచ్చ అంతాఇంతా కాదనే చెప్పుకోవాలి..!? కట్ట నిర్మాణం దగ్గర పడుతున్న సమయంలో, అందిన కాడికి దండుకోవాలని చూస్తున్న, కాంట్రాక్టర్ ల అత్యుత్సాహం ఎక్కువనే చెప్పుకోవాలి..!? ప్రభుత్వం అందించే సబ్సిడీ ఇసుకను హైవే రోడ్డు గుంటా నల్లబజారుకు తరలిస్తూ, చర్లగూడెం చెరువులో దొరికే నల్లటి ఇసుకను, ప్రాజెక్ట్ కు వాడుతూ, కోట్ల రూపాయలను దళారులు వెనకేసుకుంటున్నారు అనేది అక్షరసత్యం.!? ఇదంతా ఉన్నత అధికారులకు తెలిసినప్పటికి, అధికార పార్టీతో మనకెందుకులే అన్నట్లు వ్యవహరిస్తున్నారు ప్రాజెక్ట్ బందోబస్తు సేవకులు..!? అధికారుల పర్యవేక్షణ లేకుండానే అర్ధరాత్రుల్లు సైతం, యంత్రాలతో పనులు చెయ్యడంపై అసలు మతలబు ఏంటనేది తెలియడం లేదు..!? నిబంధనలను తుంగలో తొక్కుతూ, ఎక్కువ సెంట్రీలు కొడుతూ కోట్లకు పడగలు ఎత్తుతున్నారు, శివన్నగూడెం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణ భాద్యులు..!? ఈ ప్రాజెక్ట్ ముంపులో ఉన్న చర్లగూడెం చెరువులో పుణ్యానికి దొరికే, నాణ్యతలేని నల్లటి ఇసుకను, ప్రాజెక్ట్ నిర్మాణానికి వాడుతూ, అడ్డుఅదుపు లేకుండా లాబార్జన చేస్తున్నారు.!? పని చెయ్యని వాటికి బిల్లులు పెడుతూ, ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారని సమాచారం..!? గత ప్రభుత్వంలో జరిగిన అవినీతే ప్రస్తుతం కూడా జరుగుతుందని స్థానికులు అంటున్నారు.!? సహజ సిద్ధంగా దొరికే ఎన్నో వాటికి బిల్లులు పెట్టి, ప్రభుత్వ ఖజానాకు చిల్లు పెట్టారని అనేక ఆరోపణలు వినపడుతున్నాయి.!? ప్రభుత్వం మాది.. వచ్చే అధికారులను మేము మ్యానేజ్ చేసుకుంటామని, అటు కిష్టరాయినిపల్లి ప్రాజెక్ట్, ఇటు శివన్నగూడెం ప్రాజెక్ట్ దళారులు ప్రభుత్వాన్ని మోసం చేసే పనిని, ముందుసుకున్నారు..!? ఈ మధ్య ప్రాజెక్ట్ కాంట్రాక్టర్లు పొంగులేటి పేరు చెప్పుకుంటూ, కాలం గడుపుతున్నారు.!? జిల్లా ఉన్నత అధికారులు వచ్చినా, మమల్ని ఏమి చెయ్యలేరని కొంతమంది సిబ్బంది ప్రగల్భాలు పలుకుతున్నారని తెలుస్తుంది..!? పెద్దపెద్ద యంత్రాలతో చెరువులో తవ్వుతున్న ఇసుకకు, అనుమతి ఎవరిచ్చారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.!? ఆ ఇసుక క్వాలిటీని పరిశీలించేది ఎవరని జనాలు అడుగుతున్నారు.!? ఇప్పటికే పైలాన్ దగ్గర గండిని మూసిన ప్రాజెక్ట్ కాంట్రాక్టర్లు, మరికొద్ది రోజుల్లో దుకాణం సదురుతున్నారని ప్రచారం సాగుతుంది.!? ఒకేసారి సెంట్రీలను కొడుతూ, నిబంధనలను వీడి పనులు చేస్తున్నారని సమాచారం.!? వందల ఏండ్లు ప్రజలకు సేవలు అందించే ప్రాజెక్ట్ ను, నిర్లక్ష్యం చెయ్యవద్దని మండల ప్రజలు కోరుతున్నారు. అందుబాటులో దొరికే సహజ వనరులను వాడుకుంటూ, ప్రభుత్వాన్ని మోసం చేస్తూ, విచ్చలవిడి దందా నడుస్తుందని తెలుస్తుంది..!? ప్రాజెక్ట్ వారిని అండగా పెట్టుకొని, కొంతమంది ఇసుక రవాణ చేస్తున్నారని ప్రచారం.!? కట్టకు వాడే నల్లమట్టి, ఇసుక, రాయిలో కూడా భారీ కుంభకోణమే జరుగుతుందని అనేక ఆరోపణలు వినపడుతున్నాయి.!? ఇటు ఇరిగేషన్ అధికారులు, రాజకీయ నాయకుల అండదండలతో, శివన్నగూడెం, కిష్టరాయినిపల్లి ప్రాజెక్ట్ మూడు పువ్వులు ఆరు కాయలుగా విరజిల్లుతుందని అనుకుంటున్నారు..!? స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిఘా ఉన్న, నియోజకవర్గం పరిధిలో కొనసాగే ప్రాజెక్ట్ లలో, అవకతవకలు జరగడంపై అనేక విమర్శలకు దారి తీస్తుంది.!? మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి ఈ రెండు ప్రాజెక్ట్ లను వెంటనే తనిఖీ చేసి, చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు..!?

## విద్యార్థులు శిక్షణా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** విద్యార్థులు శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండవెల్లికిచెర్ల గిరిజన బాలికల ఆశ్రమం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బాల వరలక్ష్మి, జిసిఎంఓ సునీత సూచించారు. వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం బండ వెలికిచర్ల ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో బాలికల సాధికారతపై దృష్టి పెట్టిన హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ స్వచ్ఛంద సంస్థ వాయిస్ 4 గర్ల్స్, ఇప్పుడు బాలికల కోసం ప్రత్యేక శిబిరాలను నిర్వహిస్తూ,జీవన నైపుణ్యాలు లింగ సమానతపై అవగాహన పెంచడంపై దృష్టిసారించింది. ఈ క్రమంలో బండ వెలికిచర్ల ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో “గర్ల్స్ ఫర్ చేంజ్ %-%పర్ ప్లేస్” పేరుతో 10 రోజుల కార్యాచరణాత్మక శిక్షణా శిబిరంను మంగళవారం ప్రారంభించారు. వాయిస్ 4 గర్ల్స్ సంస్థ విశ్వసించేది సమాజంలో మార్పు అనేది కేవలం బాలికలతోనే సాధ్యం అన్నారు. బాల్యంలో సరైన మార్గదర్శనం లేకపోతే,వారు బాలికలుగా ఎదిగిన తర్వాత అనేక సమస్యలను ఎదుర్కొనాల్సి వస్తుందని ఈ సంస్థ భావిస్తోంది. అందుకే,ప్రతీ సంవత్సరం బాలికల కోసం రెండు ప్రత్యేక శిబిరాలు నిర్వహించబడుతున్నాయి. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 2.7 లక్షల మంది విద్యార్థులు ఈ శిబిరాల ప్రయోజనాన్ని పొందారు. ఈసారి బండ వెలికిచర్ల బాలికల పాఠశాలలో జరుగుతున్న శిబిరానికి ఫీల్డ్ కోఆర్డినేటర్ ఐశ్వర్య సమర్థవంతంగా నాయకత్వం వహించగా,హరిప్రియ,పూజ, అంజలి,సంజన,మల్లిశ్వరి,పూజిత,స్రవంతి,మహాలక్ష్మి,మానస కౌన్సిలర్లు చురుకుగా పాల్గొంటున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల వరలక్ష్మి శిబిరానికి మార్గనిర్దేశం చేసి,ప్రోత్సాహం అందిస్తున్నారు. విద్యార్థులకు లింగ సమానత,మానసిక ఆరోగ్యం, సంబంధాలు,హక్కులు,బాధ్యతలు వంటి కీలక అంశాలపై చర్చలు, సమూహ చట్టాలు,చెడు అలవాట్లపై ఆటల ద్వారా శిక్షణగా ఇవ్వబడుతోంది. ప్రతి రోజూ విద్యార్థులు ఎనర్జైజర్ ఆటలతో ప్రారంభించి, అనుభవాలను పంచుకునే సెషన్లు వారి ఆలోచనను ఉద్రేకపరచే చర్చల్లో పాల్గొంటున్నారు. ఈ కార్యకలాపాలు బాలికలలో స్వీయ అవగాహన పెంపొందించడమే కాకుండా సమానత్వంపై దృక్పథాన్ని నిర్మించడంలో సహాయ పడుతాయని వారు సూచించారు. “బాలికలు వాయిస్ శిబిరాల్లో పాల్గొన్నప్పటి నుంచి తమ చుట్టూ ఉన్న లింగ వివక్షను ప్రశ్నించడం మొదలుపెట్టారు. ఈ మార్పు చూడడం గర్వకారణం.”శిబిరం ముగింపు కార్యక్రమంలో విద్యార్థులు తాము నేర్చుకున్న విషయాలను సృజనాత్మక ప్రజెంటేషన్‌ల రూపంలో ప్రదర్శిస్తారు. అనంతరం వారందరికీ ధృవీకరణ పత్రాలు పంపిణీ చేయబడతాయని తెలిపారు. ఈ విధంగా వారు లింగ సమానత కోసం పోరాడే యువ అంబాసిడర్లుగా ఎదిగే దిశగా ముందడుగు వేస్తారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు ఉన్నారు.